మీ డాక్టర్ కల మా NEET
ఆన్ లైన్ కోచింగ్ తో ...
Scholoria
The New Era of Learning


# BNS
BHARAT NEWS SPECTRUM
ది న్యూ వాయిస్ ఆఫ్ న్యూ భారత్


RMS HOSPITAL
A DIVISION OF MESARA HEALTHCARE LLP
RAMANAMMA MULTI-SPECIALITY HOSPITAL @ TEGACHARLA
Departments : Gynaecology, General Physician, General Surgery, Pediatric, Orthopedic
Facilities:
> Fully equipped Operation Theatre
> General Ward and Special Rooms available
> All types of medical tests are done
> X-ray and Ultrasound scanning
> I.C.U (Intensive Care Unit)
> 24 × 7 Ambulance Service
> 24 × 7 Medical Shop
Additional amenities within the hospital premises: Luxury A/C Rooms, Restaurant, Supermarket, Mini ATM
24/7 SERVICE
Tegacherla, Rapur Mandal, Nellore District, Andhra Pradesh.
+91 9110542419
rmshospitalofficial@gmail.com
www.rmshospital.com

సంపుటి - 01 సంచిక - 49 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ 22-02-2026 ఆదివారం పేజీలు : 6

## జనసేన పటిష్టతకు కృషి



2 లో

అమరావతి (బీఎన్ఎస్): జనసేన పార్టీ బలోపేతం దిశగా ఆ పార్టీ మరో కీలక అడుగు వేస్తోంది. జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 26న ప్రారంభం కానుంది. ఈ ప్రణాళికపై పార్టీ నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన జనసేన అగ్రనేత, మంత్రి నాదెండ్ల మనోహర్... క్షేత్రస్థాయిలో భారీగా సభ్యత్వాలు చేయించాలని సూచించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సభ్యత్వ నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు.


2 లో

## సుప్రీంలీడర్ ఖమేనీని చంపేందుకు అమెరికా ప్లాన్.!

- అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి
- మిడ్ ఈస్ట్‌లో యుద్ధ సిద్ధత, విమానాలు మోహరింపు
- సుప్రీంలీడర్ ఖమేనీ, కుమారుడు లక్ష్యం



2 లో

### వికారాబాద్ అనంతగిరిలో ఏపీ, తెలంగాణ డిసిసి అధ్యక్షులకు

## పది రోజుల శిక్షణా శిబిరం ప్రారంభం

"సంఘటన సృజన్ అభియాన్" కార్యక్రమం భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న పది రోజుల ప్రత్యేక శిక్షణా శిబిరం ఘనంగా ప్రారంభమైంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హాజరయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారు, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల గారు, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి గారు, ఏఐసీసీ ఇంచార్జ్ కార్యదర్శి సచిన్ సావంత్ గారు, మంత్రులు శ్రీధర్ బాబు గారు,పొన్నం ప్రభాకర్ గారు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి గారు,తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కేడర్ శిక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లే వారధులని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థంగా ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.

టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "సంఘటన సృజన్" కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి నూతన దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు

## భక్తుల ఇంటికే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలు


2 లో

హైదరాబాద్ (బీఎన్ఎస్): శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవ తలంబ్రాలను భక్తులకు అందజేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం నిర్ణయించింది.

శ్రీ రామనవమి' సందర్భంగా మార్చి 27, 2026న జరిగే వేడుకలను దృష్టిలో ఉంచుకుని, వివిధ కారణాల వల్ల భద్రాచలం కు వెళ్లలేని తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల భక్తుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

గత ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తెలంగాణ దేవాదాయ శాఖ సహకారంతో రాములవారి కల్యాణ తలంబ్రాలను భక్తుల ఇళ్ల వద్దకు చేరవేసే పవిత్ర కార్యానికి శ్రీకారం చుట్టింది.

ఎంతో విశిష్టత కలిగిన ఈ తలంబ్రాల ప్యాకెట్లు' పొందాలనుకునే భక్తులు www.tgsrtclogistics.co.in వెబ్ సైట్లో లాగిన్ అయి ఆన్లైన్ ద్వారా బుకింగ్ చేసుకోవచ్చు.



## ఈ నెల 22నుంచి 24 వరకు వడగండ్ల వానలు.. !

హైదరాబాద్ (బీఎన్ఎస్): రాష్ట్రంలో మూడ్రోజులపాటు పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురిసే అవకాశాలున్నట్టు వాతావరణ శాఖ ఒక ప్రకటనలో హెచ్చరించింది. మారిన వాతావరణ పరిస్థితు ల కారణంగా ఈ నెల 22 నుంచి 24 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు కు రిసే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది.

ఈ నెల 22న ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లా ల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపింది. ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినా ఉరుములు, మెరుపులతో గాలివానలు బీభత్సం సృష్టించే అవకాశాలున్నట్టు తె లిపింది. హైదరాబాద్‌లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశమున్నదని, నె లాఖరు వరకు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను గమనిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించింది.

## అమ్మాయిలూ శెభాష్..!!

భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియా గడ్డపై పదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ టీ20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. అడిలైడ్ ఓవల్ వేదికగా జరిగిన మూడో, నిర్ణయాత్మక మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో కంగారూలను ఓడించి 2-1 తేడాతో సిరీస్‌ను సొంతం చేసుకుంది.

టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ ఎంచుకున్న భారత్, నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 176 పరుగుల భారీ స్కోరు సాధించింది. వైస్ కెప్టెన్ స్మృతి మంధన (55 బంతుల్లో 82), జెమిమా రోడ్రిగ్స్ (46 బంతుల్లో 59) అద్భుత అర్ధ సెంచరీలతో చెలరేగారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు 121 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు గట్టి పునాది వేశారు. ఇది అడిలైడ్ ఓవల్‌లో మహిళల టీ20ల్లో అత్యధిక స్కోరు కావడం విశేషం.


2 లో

### తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ

## వ్యవస్థల రద్దు.. అసాధ్యమే..!!

హైదరాబాద్ (బీఎన్ఎస్): తెలంగాణలో స్థానిక సంస్థల పునర్వ్యవస్థీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను రద్దు చేయాలనే ప్రాథమిక నిర్ణయానికి వచ్చినట్లుగా తెలంగాణ ప్రభుత్వ వర్గాలు లీకులు ఇస్తున్నాయి.


2 లో

ప్రస్తుతమున్న ఎంపీటీసీ , జడ్పీటీసీ వ్యవస్థల వల్ల అధికార యంత్రాంగం క్లిష్టంగా మారుతోందని, నిధుల వినియోగంలో జాప్యం జరుగుతోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మధ్యంతర వ్యవస్థలను తొలగించి, గ్రామ పంచాయతీ సర్పంచులకు , జిల్లా స్థాయి యంత్రాంగానికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి అనుకుంటున్నారు.

పరిషత్‌లకు చాలా స్వల్పంగానే నిధులు..!

ప్రస్తుతం మండల పరిషత్ , జిల్లా పరిషత్ సభ్యులకు కేటాయించే నిధులు చాలా పరిమితంగా ఉంటున్నాయి.


### ప్రియాంకను కలిసిన

## మల్లు భట్టి విక్రమార్క

హైదరాబాద్ (బీఎన్ఎస్): ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ ను కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కలిశారు.


2 లో

## లిక్కర్ కేసులో వాసుదేవ రెడ్డి అరెస్టు


2 లో

అమరావతి(బీఎన్ఎస్): ఏపీ లిక్కర్ స్కామ్ దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా మరో అరెస్ట్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీబీసీఎల్) మాజీ ఎండీ, ఐఆర్టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కాంకు సంబంధించి విజయవాడలోని ఏపీబీసీఎల్ కార్యాలయం నుంచి ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, కీలక పత్రాలను చోరీ చేశారంటూ ఆయనపై ఫిర్యాదు అందింది.

## శ్రీవారి కి అపచారం చేస్తారా..!!

అమరావతి (బీఎన్ఎస్): పల్నాడు జిల్లా వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛరథాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.

చంద్రబాబు ప్రసంగం లో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి.



2 లో

- గత పాలకులు రాష్ట్రాన్ని ఆర్థిక విధ్వంసం చేశారు. పరిశ్రమల్ని తరిమేశారు. ఆంధ్రప్రదేశ్ కు ఉన్న నమ్మకాన్ని పోగొట్టారు.
- ప్రభుత్వ ఆస్తులు, కార్యాలయాలు, భవిష్యత్ ఆదాయం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు.
- కూటమి అధికారంలోకి వచ్చాక ఏపీ పునర్నిర్మాణం మొదలు పెట్టాం.
- 20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చాం. టీచర్లు, పోలీసు కానిస్టేబుళ్ల ఉద్యోగాలు ఇచ్చాం
- రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండేలా వేగంగా పనులు చేశాం. కొత్త రోడ్లను కూడా నిర్మిస్తున్నాం.

# లిక్కర్ కేసులో వాసుదేవ రెడ్డి అరెస్టు

అమరావతి(బీఎన్ఎస్): ఏపీ లిక్కర్ స్కామ్ దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా మరో అరెస్ట్ జరిగింది. ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీబీసీఎల్) మాజీ ఎండీ, ఐఆర్టీఎస్ అధికారి వాసుదేవరెడ్డిని సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన మద్యం స్కాంకు సంబంధించి విజయవాడలోని ఏపీబీసీఎల్ కార్యాలయం నుంచి ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, కీలక పత్రాలను చోరీ చేశారంటూ ఆయనపై ఫిర్యాదు అందింది. ఈ క్రమంలో ఆయనపై ఆధారాల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర అభియోగాలతో 2024 జూన్‌లో కేసు నమోదు అయింది. ఈ కేసులో ఆయన ఏ2గా ఉన్నారు.

హైదరాబాద్‌లోని తన నివాసంలో సీఐడీ సోదాలకు వెళ్లిన సమయంలో వాసుదేవరెడ్డి పరారయ్యారు. అప్పటి నుంచి అజ్ఞాతంలో ఉండగా... తాజాగా సీఐడీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.

# అమ్మాయిలూ శెభాష్..!!

మొదటి పేజీ తరువాయి

177 పరుగుల లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా తడబడింది. ఆష్లీ గార్డ్‌నర్ (57) ఒంటరి పోరాటం చేసినా, ఫలితం లేకపోయింది. భారత స్పిన్నర్లు శ్రేయంక పాటిల్ (3/22), శ్రీ చరణి (3/32) తమ మాయాజాలంతో ఆసీస్ బ్యాటింగ్ ఆర్డర్‌ను కుప్పకూల్చారు. క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ ఆతిథ్య జట్టును ఒత్తిడిలోకి నెట్టి, 20 ఓవర్లలో 9 వికెట్లకు 159 పరుగులకే కట్టడి చేశారు.

ఆస్ట్రేలియా గడ్డపై భారత మహిళల జట్టుకు 2016 తర్వాత ఇదే తొలి టీ20 సిరీస్ విజయం. మరోవైపు, సొంతగడ్డపై 2017 తర్వాత ఆస్ట్రేలియా సిరీస్ ఓడిపోవడం కూడా ఇదే మొదటిసారి. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన స్మృతి మంధనకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. ఈ చారిత్రాత్మక విజయంపై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సంతోషం వ్యక్తం చేసింది

## వికారాబాద్ అనంతగిరిలో ఏపీ, తెలంగాణ డిసిసి అధ్యక్షులకు పది రోజుల శిక్షణా శిబిరం ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

సమన్వయం, క్రమశిక్షణ, కార్యాచరణతో ముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.

ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల కాంగ్రెస్ నేతలు పరస్పర అనుభవాలను పంచుకుంటూ బలమైన సంస్థాగత నిర్మాణం దిశగా కృషి చేయాలని సూచించారు.

సంఘటన సృజన్ ప్రోగ్రామ్ చైర్మన్ ఆధ్వర్యంలో, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డి, చైర్మన్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ శిక్షణా శిబిరం నిర్వహించబడుతోంది. పది రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, ఎన్నికల వ్యూహాలు, మీడియా నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు.

ఈ శిబిరం ద్వారా ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ సంస్థాగతంగా మరింత పటిష్టమవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థల రద్దు.. అసాధ్యమే..!!

మొదటి పేజీ తరువాయి

అనేక సందర్భాల్లో ఎంపీటీసీలకు కనీస అధికారాలు కూడా ఉండటం లేదనే అసంతృప్తి వారిలో ఉంది. ఈ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా పాలనాపరమైన ఖర్చులను తగ్గించడమే కాకుండా, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను వేగవంతం చేయవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మండల వ్యవస్థను కేవలం పరిపాలనా విభాగంగానే ఉంచి, రాజకీయ ప్రాతినిధ్యాన్ని గ్రామ, జిల్లా స్థాయిలకే పరిమితం చేయడం ద్వారా ద్వంద్వ పాలన కు స్వస్తి పలకాలని ప్రభుత్వం భావిస్తోంది.


ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే సాధ్యం కాదు..!

ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను రద్దు చేయడం అంత సులభమైన విషయం కాదు. భారత రాజ్యాంగంలోని 73వ సవరణ ప్రకారం దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ గ్రామ, మండల, జిల్లా స్థాయిలు అమలులో ఉండాలి. దీనిని మార్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం , పార్లమెంటు ఆమోదం కూడా అవసరమవుతుంది. కేవలం రాష్ట్ర స్థాయి నిర్ణయంతో రాజ్యాంగబద్ధమైన ఈ వ్యవస్థలను రద్దు చేయడం సాధ్యం కాదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం మొగ్గు చూపితే, దీనిపై సుదీర్ఘమైన న్యాయ పోరాటం జరిగే అవకాశం ఉంది.

కలసి వచ్చే పార్టీలు ఉండవు..

పరిషత్‌ల రద్దు ప్రతిపాదనపై రాజకీయంగా తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తోంది. స్థానిక సంస్థల్లో పట్టు సాధించాలనుకునే నాయకులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించే అవకాశం ఉంది. ముఖ్యంగా విపక్షాలు దీనిని ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా అభివర్ణించే ప్రమాదం ఉంది. అందుకే రేవంత్ ఆలోచన చర్చకు కారణం అవుతుంది కానీ అమల్లోకి రాకపోవచ్చు..!!

## సుప్రీంలీడర్ ఖమేనీని చంపేందుకు అమెరికా ప్లాన్.!



న్యూస్ డెస్క్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): : అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతూనే ఉన్నాయి. అమెరికా మిలిటరీ కార్యకలాపాలు ఇరాన్‌కు సమీపంలో పెరిగాయి. కొన్ని వందల కిలోమీటర్ల దూరంలో యూఎస్ ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్లు అనుమతి కోసం వేచిచూస్తున్నాయి. అత్యాధునిక విమానాలు మిడిల్ ఈస్ట్‌కు చేరాయి. మరోవైపు, ఇరాన్ రష్యాలు కలిసి హార్మోజ్ జలసంధిలో యుద్ధ విన్యాసాలు ప్రారంభించాయి. కీలక లక్ష్యాలపైకి మిస్సైల్స్ ప్రయోగించింది.

ఇదిలా ఉంటే, ఇరాన్ సుప్రీంలీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ, ఆయన కుమారుడు మోజ్తాబా ఖమేనీని లక్ష్యంగా చేసుకుని హతమార్చేందుకు అమెరికా ప్లాన్ చేసినట్లు తెలిసింది. ఈ సైనిక ఆప్షన్‌ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచినట్లు ఆక్సియోస్ నివేదిక తెలిపింది. మొజ్తాబాను సుప్రీంలీడర్ వారసుడిగా అంతా భావిస్తున్నారు. ఇరాన్ అగ్రనేతలతో పాటు కీలకమైన ముల్లాలనను అంతమొందించేలా రక్షణ శాఖ పలు ఆప్షన్లను ట్రంప్ ముందు ఉంచింది.

అయితే, దీనిపై ట్రంప్ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ట్రంప్ నిర్ణయం తీసుకుంటే ఇరాన్‌పై అమెరికా దాడులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అధ్యక్షుడు ఎప్పుడు నిర్ణయం తీసుకుంటారనే దానిపై స్పష్టత లేదని పెంటగాన్ వర్గాలు చెబుతున్నాయి. ఓ వైపు ఇరాన్‌తో అణు చర్చలు జరుపుతూనే అమెరికా సైనికంగా ఆ దేశంపై ఒత్తిడి తీసుకువస్తోంది. ప్రస్తుతం ఇరాన్ చుట్టు పక్కల 13 యుద్ధ నౌకల్ని అమెరికా మోహరించింది. ఇందులో యూఎస్ఎస్ అబ్రహం లింకన్, మరో శక్తివంతమైన జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఉన్నాయి.

# శ్రీవారి కి అపచారం చేస్తారా..!!

- శ్రీ వేంకటేశ్వరస్వామి ప్రతిష్టను దిగజార్చేలా కొందరు ప్రవర్తిస్తున్నారు.
- అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా బూతులు తిట్టే పార్టీ రాష్ట్రంలో ఉంది.
- ఆంబోతుల తరహాలో తయారై రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. గంజాయి రవాణా చేశారు
- మదనపల్లెలో గంజాయి సేవించి మానవ మృగంగా ప్రవర్తించాడు.
- ఆడబిడ్డల జోలికి వస్తే అది వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరించాను
- చట్టం కఠినంగా వ్యవహరిస్తుంది. ఆ భయంతో ఆ మృగాడు ప్రాణాలు తీసుకున్నాడు
- గత పాలకులు శ్రీవారి ప్రసాదాన్ని కూడా నాసిరకంగా తయారు చేయించారు
- ఆ పవిత్రతను దెబ్బతీసే అధికారం ఎవ్వరికీ లేదు. అలాంటి ప్రసాదాన్ని అపవిత్రం చేశారు
- వారు సరఫరా చేసిన కల్తీ నెయ్యిని పరీక్ష చేయించాం. జంతువుల కొవ్వు ఉందని ల్యాబ్ నివేదిక వచ్చింది
- దీనిపై ఏర్పాటైన సిట్ విచారణ చేసి అది అసలు నెయ్యే కాదని చెప్పింది
- వాళ్లు చేసిన తప్పును ఇతరుల పై నెట్టి వేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.
- వివేకా హత్య ఘటనలో నాటకాల రాయుడు రోజుకు ఓ వేషం వేశాడు
- చిన్నాన్న కుమార్తె కూడా మోసపోయేంతగా నాటకాలు వేశారు.
- లడ్డూ ప్రసాదం అపవిత్రం చేశారని చెబితే అవినీతి జరిగిందని చెబుతుంటే తిరిగి హెరిటేజ్‌పై ఆరోపణలు చేస్తున్నారు
- రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత నా ఒక్కడిదే కాదు ప్రజలందరిదీ కూడా
- చెడును నిరాకరించే పరిస్థితి ప్రజల్లోనూ రావాలి. అప్పుడే రాజకీయ ప్రక్షాళన జరుగుతుంది
- ఎన్నికల ముందు ఉన్నపళంగా నన్ను అరెస్టు చేస్తున్నామని చెప్పి జైల్లో వేశారు
- కేవలం ప్రజల కోసమే, రాష్ట్రం కోసమే ఇప్పటికీ పోరాటం చేస్తున్నాను.
- జైల్లో నుంచి తిరిగి రారని చాలా మంది నాకు చెప్పారు. నేను ఏనాడు భయపడలేదు.
- సాక్షాత్తూ శ్రీవేంకటేశ్వర స్వామి ఫోటోను కూడా శాసన మండలిలోకి తీసుకువెళ్లి రాజకీయం చేశారు
- చెప్పులు వేసుకుని, వేంకటేశ్వరస్వామి ఫోటోను విసిరివేస్తారా.? ఎందుకు వాళ్లకింత అహంకారం?
- రాష్ట్రంలో కొందరు చెత్త రాజకీయాలు రౌడీ రాజకీయాలు చేస్తున్నారు
- పరామర్శలని చెప్పి వెళ్లి వాళ్ల కార్ల కింద మనుషుల్ని చంపేస్తారు.
- బూతులు తిట్టిన వాళ్లను, రౌడీయిజం చేసిన వాళ్లను పరామర్శించే వ్యక్తులు..వాళ్ల కారు కింద పడిన వారిని మాత్రం పరామర్శించరు
- శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి దానిని అపవిత్రం చేసిన వ్యక్తులు తిరిగి ప్రభుత్వంపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారు
- దొంగే దొంగా దొంగా అనే పరిస్థితి వచ్చింది. దీనిని అడ్డుకుని తీరతాం

ఈ కార్యక్రమంలో మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జనసేన పటిష్టతకు కృషి

మొదటి పేజీ తరువాయి

రెండు వారాల సమయాన్ని వినియోగించుకుని సమష్టిగా భారీగా సభ్యత్వాలను చేయించేలా లక్ష్యాలు పెట్టుకోవాలని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా సమన్వయకర్తలను నియమించనున్నట్టు తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు సేకరించి స్పష్టమైన నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. స్థానిక సమస్యల పరిష్కారంలో చొరవ చూపితే పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని చెప్పారు. జెన్ జీని పార్టీకి దగ్గర చేయాలని... కొత్త సభ్యుల చేరికపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో 12.6 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయని... ఈసారి రెట్టింపు సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు.

## ప్రియాంక ను కలిసిన మల్లు భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

మార్చి 5న హైదరాబాద్‌లో జరగనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.

# భక్తుల ఇంటికే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాలు

మొదటి పేజీ తరువాయి

అలాగే టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కేంద్రాల్లో రూ.151 చెల్లించి.. వివరాలను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. శ్రీ సీతారామచంద్రుల కల్యాణోత్సవం అనంతరం ఈ తలంబ్రాలను భక్తులకు టీఎస్ఆర్టీసీ హోం డెలివరీ చేస్తుంది.

హైదరాబాద్ లోని బస్ భవన్ లో శనివారం భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాల బుకింగ్ పోస్టర్ను టీఎస్ఆర్టీసీ వీసీ & ఎండీ వై.నాగిరెడ్డి, ఐపీఎస్ ఆవిష్కరించారు.

"నియమ నిష్టలతో ధాన్యాన్ని గోటితో ఒలిచి తీసిన కోటి బియ్యం గింజలను తలంబ్రాలుగా రాములోరి కల్యాణంలో ఉపయోగిస్తున్నారు.

విశిష్టమైన ఈ తలంబ్రాలను భక్తుల ఇంటికి చేర్చాలని మూడేళ్ళ క్రితమే టీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. ఈ ప్రయత్నానికి భక్తుల నుంచి మంచి స్పందన వచ్చింది.

సంస్థపై ఉన్న విశ్వాసంతో భక్తులు భారీ సంఖ్యలో తలంబ్రాలను బుక్ చేసుకుంటున్నారు. 2022లో దాదాపు 89 వేల మంది భక్తులకు తలంబ్రాలను బుక్ చేసుకోగా.. గత మూడేళ్ళలో లక్షలాది మంది భక్తులకు తలంబ్రాలను సంస్థ అందజేసిందని టీజీఎస్ఆర్టీసీ వీసీ & ఎండీ వై.నాగిరెడ్డి, ఐపీఎస్ అన్నారు.

భద్రాద్రిలో మార్చి 27న అంగరంగ వైభవంగా జరిగే శ్రీరామనవమి వేడుకలకు వెళ్లలేని భక్తులు ఈ సేవల్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ కోరుతోందన్నారు.



రాష్ట్రంలోని అన్ని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్లు కూడా భక్తుల వద్ద నేరుగా ఆర్డర్లను స్వీకరిస్తారని నాగిరెడ్డి తెలిపారు.

తలంబ్రాల సేవను పొందాలనుకునే భక్తులు టీఎస్ ఆర్టీసీ కాల్ సెంటర్ ఫోన్ నంబర్లు 040-23450033, 040-69440069లలో సంప్రదించవచ్చు.

ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ సీటీఎం(మార్కెటింగ్ & కమర్షియల్) శ్రీధర్, లాజిస్టిక్ ఏటీఏం రాజన్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో హై అలర్ట్ ఎర్రకోటపై ఉగ్ర కుట్ర హెచ్చరిక



న్యూస్ డెస్క్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): దేశరాజధాని ఢిల్లీలో ఇంటిలిజెన్స్ అలర్ట్ ప్రకటించింది. ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లకు ఎల్ఈటీ ఉగ్రవాదులు కుట్ర పన్నినట్టు తెలిపింది. పాకిస్థాన్ మసీద్ వద్ద ఇటీవల జరిగిన పేలుళ్లకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని నిఘావర్గాలు చెబుతున్నాయి. దేవాలయాల వద్ద పేలుళ్లకు కుట్ర చేస్తున్నారని హెచ్చరిస్తున్నాయి. ఎర్రకోట, చాందినీ చౌక్ లోని ఆలయాల వద్ద పేలుళ్లు జరగవచ్చని హెచ్చరికలు జారీ చేశాయి. అంతే కాకుండా ఢిల్లీలోని ఈ ప్రాంతాల్లో బలగాలు మోహరిచండంతో పాటు, వీవీఐపీ ప్రాంతాల్లోనూ భద్రతను కట్టుదిట్టం చేశారు.

ఇదిలా ఉంటే గురువారం పలు రాష్ట్రాల్లోని కోర్టులు, స్కూళ్లను లక్ష్యంగా చేసుకుని బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో భద్రతా సిబ్బంది అలర్ట్ అయ్యారు. బంగ్లాదేశ్ సర్వర్ల నుండి నకిలీ బెదిరింపు ఈమెయిల్స్ వచ్చినట్టు గుర్తించారు. ఈ క్రమంలో ఢిల్లీలోని మూడు సీఆర్పీఎఫ్ పాఠశాలలకు సైతం బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. ఉదయమే మెయిల్స్ రావడంతో విద్యార్థులను ఇంటికి పంపించి తనిఖీలు నిర్వహించారు. అయితే ఈ సోదాలలో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కానీ పేలుడు పదార్థాలు కానీ దొరకలేదు.

## ఆర్ఎస్ఎస్ పరువునష్టం కేసులో రాహుల్‌కు రిలీఫ్



న్యూస్ డెస్క్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): ఆర్ఎస్ఎస్ 2014 పరువునష్టం కేసులో రాహుల్ గాంధీకి రిలీఫ్ లభించింది. ముంబై భీవండి కోర్టు ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఆర్ఎస్ఎస్ కార్యకర్త రాజేష్ కుంటే 2014లో దాఖలు చేసిన పరువు నష్టం కేసులో భాగంగా రాహుల్ గాంధీ భీవండీ కోర్టు ఎదుట హాజరయ్యారు.గతంలో గ్యారెంటర్‌గా ఉన్న శివరాజ్ పాటిల్ చాకూర్కర్ మరణించడంతో, ఆయన స్థానంలో మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ హర్షవర్ధన్ సప్కాల్‌ను కొత్త గ్యారెంటర్‌గా రాహుల్ గాంధీ నియమించారు. సప్కాల్‌ను హామీదారుగా కోర్టు అంగీకరించింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కౌన్సెల్ నారాయణ్ అయ్యర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు ఫాస్ట్ ట్రాక్ ప్రాతిపదికన సాగుతోందని, న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసంతో తాము కోర్టుకు సహకరిస్తున్నామని తెలిపారు. క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని, విచారణను ఎదుర్కొని నిజాన్ని కోర్టు ముందు ఉంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు రాహుల్ గాంధీ ఇప్పటికే సుప్రీంకోర్టుకు

## మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ.. లొంగుబాటుకు సిద్ధమవుతోన్న అగ్రనేతలు?



తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ అటవీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కర్రెగుట్టల అటవీ ప్రాంతాల్లో భద్రతా దళాలు విస్తృతంగా కూంబింగ్ కొనసాగిస్తున్న వేళ.. మావోయిస్టు అగ్రనేతలు లొంగుబాటుకు సిద్ధమయ్యారన్న సమాచారం భద్రతా వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇంటెలిజెన్స్ సమాచారం ప్రకారం.. కీలక మావోయిస్టు నాయకులు లొంగుబాటు అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో సెంట్రల్ కమిటీ (సీసీ) సభ్యులు, రాష్ట్ర కమిటీ (స్టేట్ కమిటీ) సభ్యులు ఉన్నారని భద్రతా వర్గాలు వెల్లడించాయి. ఇదే నిజమైతే, దక్షిణ జోన్ కార్యకలాపాలపై గణనీయ ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

సరెండర్‌పై ఎస్ఐబీకి సమాచారం?

లొంగుబాటు ప్రక్రియపై మావోయిస్టులు తెలంగాణ ప్రభుత్వంతో చర్చలకు యత్నిస్తున్నట్లు సమాచారం. ప్రభుత్వం ప్రకటించిన పునరావాస విధానాలు, ఆర్థిక సాయాలు, భద్రతా హామీలు ఈ నిర్ణయానికి దారితీసిన కారణాలుగా భావిస్తున్నారు. సుమారు 25 మంది కీలక మావోయిస్ట్ నాయకులు లొంగుబాటుకు సన్నాహాలపై ఎస్ఐబీ (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో)కు సమాచారం అందినట్లు తెలుస్తోంది. మావోయిస్ట్ అగ్రనేతలు లొంగుబాటుకు ముందుకొస్తే, ఇది మావోయిస్టు పార్టీకి పెద్ద దెబ్బగా మారే ప్రమాదముంది. నియామకాలు, ఆర్థిక వనరులు, కార్యకలాపాల సమన్వయంపై ప్రభావం పడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మావోయిస్టు నేతల లొంగుబాటు అంశంలో అధికారిక ప్రకటన వెలువడే వరకు ఉత్కంఠ కొనసాగనుంది.

అగ్రనేతల కదలికలపై నిఘా..

మావోయిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్ జీ, సెంట్రల్ కమిటీ సభ్యులు మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, ఆంధ్రా ప్రాంతానికి చెందిన మరో కీలక నేత తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్నట్లు కేంద్ర నిఘా వర్గాలకు సమాచారం అందినట్లు తెలుస్తున్నది. అయితే, ఈ వివరాలపై అధికారిక ధ్రువీకరణ లేదు. భద్రతా దళాలు ఈ సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మక చర్యలు తీసుకుంటున్నాయి. భద్రతా దళాలు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశించగా.. అనుమానాస్పద కదలికలను గుర్తిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. పరిస్థితులు వేగంగా మారే అవకాశాల నేపథ్యంలో సరిహద్దు ప్రాంతాల్లో నిఘా మరింత బలోపేతం చేశారు.

అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో కూంబింగ్..

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అటవీ ప్రాంతాల్లో సంయుక్త బలగాలు విస్తృత కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో భద్రతను మరింత పెంచారు. అటవీ మార్గాలు, పాత క్యాంపుల ఆనవాళ్లు, ఆయుధ నిల్వ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అవసరమైతే అదనపు బలగాలను సిద్ధంగా ఉంచినట్లు సమాచారం. ముఖ్యంగా సరిహద్దు జిల్లాల్లో చెక్‌పోస్టులు పెంచి, వాహనాల తనిఖీలు కఠినతరం చేశారు. అనుమానాస్పద కదలికలపై డ్రోన్లు, సాంకేతిక పర్యవేక్షణ వ్యవస్థలను వినియోగిస్తున్నారు. ఇరు రాష్ట్రాల సరిహద్దులో గోదావరి నది తీర ప్రాంతాల్లో భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో కేంద్ర బలగాలు, రాష్ట్ర పోలీసు దళాలు సంయుక్తంగా పహారా కాస్తున్నాయి. నది దాటే మార్గాలు, అటవీ మార్గాలు, గిరిజన గ్రామాల సమీప ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. రాత్రిపూట గస్తీ బలగాలను పెంచి, నైట్ విజన్ పరికరాలతో తనిఖీలు చేస్తున్నారు.

# కొల్లూరు భూముల వివాదం

## • చట్టబద్ధ రిజిస్ట్రేషన్లే నిజమైన ఆధారం

## • ప్లాట్ యజమానులే అసలైన హక్కుదారులు

హైదరాబాద్ పశ్చిమ అంచుల్లో వేగంగా అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో కొల్లూరు ఒకటి. ఐటీ విస్తరణ, మౌలిక వసతుల పెరుగుదల, రహదారి ప్రాజెక్టులతో ఈ ప్రాంత భూముల విలువ గణనీయంగా పెరిగింది. అయితే ఈ అభివృద్ధి నేపథ్యంలో దశాబ్దాల క్రితం చట్టబద్ధంగా జరిగిన ప్లాట్ల విభజనపై వివాదాలు తలెత్తడం గమనార్హం.

ఈ నేపథ్యంలో ఒక విషయం మాత్రం స్పష్టంగా నిలుస్తోంది ప్లాట్ యజమానులు మరియు వారి నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేసిన కొత్త యజమానులే అసలైన ఓనర్లు అన్న వాదనకు బలమైన ఆధారాలు ఉన్నాయి.

### 1984లో చట్టబద్ధంగా ప్లాట్ల విభజన

కొల్లూరు గ్రామ పరిధిలో 1984లో అప్పటి ప్రభుత్వ నిబంధనలు, రెవెన్యూ విధానాల ప్రకారం భూములను లేఅవుట్‌లుగా విభజించారు. అధికారుల అనుమతులతో ప్లాట్లు రూపొందించబడ్డాయి.

ఆ సమయంలో సమీప పట్టణాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే అనేక మంది ఉద్యోగులు ఈ ప్లాట్లను కొనుగోలు చేశారు. రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా స్టాంప్ డ్యూటీలు చెల్లించి, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు పూర్తి చేశారు.

ఈ ప్రక్రియ పూర్తిగా చట్టబద్ధంగా జరిగినదని పత్రాలు, రికార్డులు సూచిస్తున్నాయి.

### తరువాతి దశ రిజిస్ట్రేషన్ ద్వారా కొత్త యజమానుల ప్రవేశం

కాలక్రమేణా మొదటి ప్లాట్ యజమానుల నుంచి మరికొందరు వ్యక్తులు ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ లావాదేవీలు కూడా ప్రభుత్వ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారానే జరిగాయి.

ప్రతి కొనుగోలుదారు స్టాంప్ డ్యూటీ చెల్లించి, రిజిస్ట్రేషన్ పత్రాలు పొందారు. అంటే ప్రభుత్వం స్వయంగా ఈ లావాదేవీలను ధృవీకరించింది.

చట్టపరంగా ఒకసారి రిజిస్ట్రేషన్ జరిగితే ఆ ఆస్తిపై కొనుగోలుదారుడికి సంపూర్ణ హక్కు వస్తుంది. కాబట్టి ప్లాట్ యజమానుల నుంచి కొనుగోలు చేసిన కొత్త యజమానుల హక్కులు కూడా సమానంగా చట్టబద్ధమైనవే.

### భూముల విలువ పెరగడంతో మొదలైన వివాదాలు

2000ల తర్వాత ప్రాంతీయ అభివృద్ధి వేగం పెరిగింది. ముఖ్యంగా అవుటర్ రింగ్ రోడ్ ప్రణాళికలు వెలుగులోకి రావడంతో కొల్లూరు భూముల విలువ అమాంతం పెరిగింది.

ఈ సమయంలో పెద్ద పెట్టుబడిదారులు రంగంలోకి రావడంతో పాత లావాదేవీలపై ప్రశ్నలు తలెత్తినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే ప్లాట్లుగా విభజించి, రిజిస్ట్రేషన్ చేసిన భూములపై మళ్లీ క్లెయిమ్‌లు రావడం వల్ల గందరగోళం ఏర్పడింది.

### పత్రాలు ఉన్నవారే అసలైన యజమానులు




### ప్లాట్ యజమానుల వాదన ప్రకారం

ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్ రూపొందించబడింది

రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా కొనుగోలు జరిగింది స్టాంప్ డ్యూటీలు చెల్లించబడ్డాయి

పన్నులు చెల్లిస్తూ పత్రాలు భద్రపరిచారు

ఈ నేపథ్యంలో పత్రాలు ఉన్నవారే అసలైన యజమానులని వారు అంటున్నారు. చట్టబద్ధంగా జరిగిన లావాదేవీలను తరువాత కాలంలో తిరస్కరించడం న్యాయసమ్మతం కాదని వాదిస్తున్నారు.

# రైతులకు యూరియా పంపిణీ



వల్లూరు (బీఎన్ఎస్) :వల్లూరు సొసైటీ బ్యాంకు నందు రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమంలో అధికారులతో కలసి తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి పాల్గొన్నారు.

రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా యూరియా అందించాలని అధికారులకు సూచన చేశారు. రైతులు కూడా తమకు అవసరం ఉన్న మేర యూరియా తీసుకోవాలని రైతులకు కూడా అధికారులకు సహకరించాలన్నారు.

యూరియా అధికంగా వాడడం వల్ల కలిగే దుష్ప్రభావాల పత్రాన్ని అధికారులతో కలిసి ఆవిష్కరించారు .

ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు ఏడిఏ నరసింహారెడ్డి ఏవో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాపూరులో స్వర్ణ ఆంధ్రా -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




నెల్లూరు జిల్లా రాపూరు(బి.యన్.యస్):-నెల్లూరు జిల్లా రాపూరు మండలం మండలపరిషత్ కార్యాలయం మూడవ శనివారం సందర్భంగా మండలపరిషత్ కార్యాలయం అధికారి దశరధారామిరెడ్డి ఆధ్వర్యంలో "స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా"కార్యక్రమం పై మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.

# నవశక్తి దేవతల ఆలయముల సముదాయము పునః ప్రారంభ వైభవం లో సిరమ్మ



భీమిలి ఫిబ్రవరి 20(బీఎన్ఎస్) భీమిలి నియోజకవర్గం, భీమిలిలో శ్రీ శ్రీ శ్రీ నవశక్తి దేవతల ఆలయముల సముదాయం పునః ప్రారంభ వేడుకలు అత్యంత వైభవం గా జరిగాయి.4వ వార్డ్ కార్పొరేటర్ దవులపల్లి కొండబాబు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలకు ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్ వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త గా!! శ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. ఆలయ నిర్వహకులు సిరమ్మ కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, భక్తులు, చిన్న శీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు,చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే మీద దాడి



కామారెడ్డి (బీఎన్ఎస్): ఖాదీ అంటే కలెక్షన్లు కాదు సర్వీస్ అనే దిశగా నేను పని చేస్తున్నాని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి అన్నారు... కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేను లెటర్లు రాస్తే వచ్చిన నిధులను తానే తెచ్చామని చెప్పుకుంటూ ఇంచార్జీ మంత్రిని తీసుకువచ్చి షబ్బీర్ అలీ ప్రారంభోత్సవాలు చేస్తున్నారని అన్నారు. గత రెండు ఏళ్లుగా కామారెడ్డి నియోజకవర్గంలో నేను ఏమి మాట్లాడకుండా ఉంటే ఈ నియోజకవర్గానికి నవాబులాగ షబ్బీర్ అలీ చెలాయిస్తున్నారన్నారు.ఎదుటి వాళ్ళు బూతులు మాట్లాడే స్థాయికి నీ ప్రవర్తన మారింది. ప్రభుత్వ కళాశాలకు చెందిన భూములను లీస్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ కళాశాలకు ఆ స్థలాలకి కిరాయిలు వస్తున్నాయి. కళాశాల భూములకు సంబంధించి ఓ కాంగ్రెస్ నాయకుడు చేసిన విమర్శలకు అతన్ని ప్రభుత్వ కళాశాల వద్దకు చర్చకు రమ్మంటే కాంగ్రెస్ నాయకులు వందల సంఖ్యలో వచ్చి నా క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించడం జరిగింది. నేను చేసిన సవాల్ కు ఉదయం ప్రభుత్వ కళాశాల వద్దకు వద్దామంటే కామారెడ్డి శాంతి భద్రతల దృష్ట నన్ను బయటకి రావద్దంటే వారికి సహకరించి నేను బయటకు రాలేదు. గతంలో ఎన్నిసార్లు పోటీ చేసినా, ఎక్కడ పోటీ ఓటమిపాలైన షబ్బీర్ అలీ అవినీతి బాగోతం గురించి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి కి చెప్పడం జరిగింది. ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుండి భరించే ప్రసక్తే లేదు.ప్రభుత్వ కళాశాల ఆస్తుల విషయంలో నేను ఏమైనా అవినీతి చేసినట్టు డాక్యుమెట్స్ ప్రూఫ్స్ తో నిరూపిస్తే జిల్లా కలెక్టర్ ఉండి శాసన సభ స్పీకర్ సలహాతో నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానాని సవాల్ విసిరారు..గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డి ప్రభుత్వ కళాశాల స్థలంలో ఏర్పాటు చేయాలని నేను మా నాన్నతో అప్పటి ముఖ్యమంతి రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడినా అప్పుడు ఈ షబ్బీర్ అలీ మంత్రి హోదాలో ఉండి కూడా కామారెడ్డికి ఏమి చేయని వ్యక్తి....నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానాని తెలిపారు.వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తా మీరు అసలైన నాయకులైతే ఆ రోజు వచ్చి నా తప్పు నిరూపించి మొగోళ్ళు అనిపించుకోండి.మా కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో నా నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదు అని వివరించారు.

### లైంగిక వేధింపుల కేసు

# దంపతులకు మరణశిక్ష



న్యూస్ డెస్క్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): పోక్సో కేసులో ఉత్తరప్రదేశ్ స్పెషల్ కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. మాజీ ఇంజినీర్, ఆయన భార్యకు మరణ శిక్ష విధించింది. వీరు 2010 నుంచి పదేళ్లపాటు 33 మంది మైనర్లను లైంగికంగా హింసించినట్లు, వేధించినట్లు ఆరోపణలున్నాయి. దీంతో పాటు ఆ 33 మందికి రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. నిందితులు చాక్లెట్ల ఆశచూపి మైనర్లను దారుణంగా వేధిస్తూ వీడియోలను చిత్రీకరించి డార్క్‌వెబ్‌లో అమ్మేవారు. విషయం వెలుగులోకి రావడంతో 2020 అక్టోబర్‌లో వీరిని సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. పోక్సో చట్టం, సమాచార సాంకేతిక చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీకి చెందిన ఒక వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. ఇన్నేళ్లు ఈ కేసుపై విచారణ కోర్టు.. చివరకు శుక్రవారం తీర్పు ఇచ్చింది.

# వేంకటేశ్వర స్వామి కి బండారు పూజలు



కొత్తపేట..తిరుమల లడ్డూ కల్తీ అంశంలో పట్టుబడి వైసీపీ తప్పుల మీద తప్పు చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందం మండిపడ్డారు. హిందూ సమాజానికి జగన్, వైసీపీ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు..గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో జరిగిన స్వామివారి లడ్డూ కల్తీ అంశంలో పట్టుబడి, దానిని కప్పిపుచ్చుకోవడానికి వైసీపీ నాయకులు తప్పులు మీద తప్పులు చేస్తున్నారని ఆరోపించారు . శుక్రవారం శాసనమండలిలో వైసీపీ నాయకులు చెప్పులు బూట్లు వేసుకుని స్వామివారి చిత్రపటాలను ప్రదర్శించడం, తరువాత ఆ చిత్రపటాలను విసిరివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా శనివారం రావులపాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద మహాపరాధాన్ని క్షమించమని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల లడ్డు కల్తీ అంశంలో జగన్, వైసీపీ నాయకులు ఒక తప్పు కప్పిపుచ్చుకోవడానికి ఇంకొక తప్పు చేస్తూ పోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఘోర అపచారం చేసి పశ్చాత్తాపం పడకుండా ఇంకా ఎదురు దాడికి దిగడం హేయమన్నారు. శుక్రవారం శాసనమండలిలో చెప్పులతో, బూట్లతో స్వామివారి చిత్రపటాలు పట్టుకుని నినాదాలు చేయడంతో పాటు, స్వామి వారి చిత్రపటాన్ని ఎక్కడపడితే అక్కడ విసిరి వేసారన్నారు. ఈ విధంగా స్వామివారి చిత్రపటాలని విసిరివేయడం క్షమించరాని నేరమన్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హిందువుల పట్ల, హిందువుల మనోభావాల పట్ల వైసీపీకి ఎంత మాత్రం నమ్మకం, విశ్వాసం లేదన్నారు. జగన్, వైసీపీ నాయకులు హిందూ ధర్మాన్ని అవమానపరచడమే లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. హిందూ సమాజానికి జగన్ ఈ అంశంపై సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా కనీస ఆలోచన తెచ్చుకోవాలని, హిందూ సమాజానికి జగన్, వైసిపి నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దైవం విషయంలో అపహాస్యం చేసేలా ప్రవర్తించవద్దని, తప్పకుండా వైసీపీ పార్టీ, నాయకులు తగిన మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదవ వార్డు లో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అవగాహన కార్యక్రమం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ మొల్లి హేమలత



అనేష్ మధురవాడ బి ఎన్ ఎస్ న్యూస్ : జోన్ పరిధిలోని ఐదవ వార్డులో "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాన్ని పురస్కరించుకుని పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా 5వ వార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ, పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. ఇళ్ల చుట్టూ చెత్త పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వ్యాధులు నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా వీధుల్లో తిరిగే కుక్కల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా చిన్నపిల్లలు మరియు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్వచ్ఛతను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడి సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని, అలా చేయడం వలన మన కుటుంబం,మన నగరం,మన దేశ ప్రజల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. అనంతరం ఆమె అసిస్టెంట్ మెడికల్ అధికారి రాజా రవికుమార్,ఎస్ ఎస్ శ్రీనివాసరాజు,శానిటరీ ఇన్స్పెక్టర్ కాకర శ్రీనివాస్,సచివాలయ కార్యదర్శులు స్థానిక ప్రజలు, యువత మరియు డ్వాక్రా మహిళలుతో కలిసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి కొమ్మాది జంక్షన్ నుండి శివశక్తి నగర్ రోడ్డు వరకు అవగాహన ర్యాలీలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.

# దేవుడిని రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గం



నక్కపల్లి (బీఎన్ఎస్): ఉపమాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శనివారం హోంమంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఫిబ్రవరి 27న జరగనున్న స్వామివారి వార్షిక కళ్యాణం నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్నందున, తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. వార్షిక కళ్యాణం ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, శ్రీవారి పుష్కరిణిని కూడా పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. అనంతరం ఉపమాక పాత సచివాలయం పక్కన మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం, ప్రసాదం భక్తుల విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేవుడిని రాజకీయాల్లో వాడుకోవడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. స్వతంత్ర భారతదేశంలో ఏ అసెంబ్లీలోనూ దేవుడి చిత్రపటాలతో ప్రవేశించలేదని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాలుకు చెందిన తిరుపతి లడ్డూ విషయంలో కల్తీ జరిగిందని నివేదికల్లో స్పష్టమైందని మంత్రి పేర్కొన్నారు. లడ్డూలో నెయ్యి లేకపోవడం కూడా బయటపడిందని తెలిపారు. ఈ అంశంపై 240 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. చెప్పులు వేసుకుని దేవుడి చిత్రపటాలతో అసెంబ్లీలోకి రావడం మహా అపచారమని విమర్శించారు. దీనిపై వీడియోలు విడుదల చేసి నిరూపించామని, అయినా ఎవరూ రాజీనామా చేయలేదని వ్యాఖ్యానించారు. అన్ని కులాలు, మతాల వారు ఈ ఘటనను ఖండిస్తున్నారని, ప్రజలందరూ తీవ్రంగా స్పందించాలని పిలుపునిచ్చారు. తిరుపతి లడ్డూ విషయంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి స్పష్టం చేశారు.

# నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయం ముట్టడి



న్యూస్ డెస్క్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): గుర్తింపు లేని కళాశాలలో అనుమతులు రద్దు చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని టీజేఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు రాము ఆధ్వర్యంలో నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయాన్ని ముట్టడికి యత్నించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన విద్యార్థులు కార్యాలయం గేటు పైకి ఎక్కి లోపలికి చొచ్చుకు పోవడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కార్యాలయం గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనకారులను పోలీసులు అరెస్టు చేసి ప్రత్యేక వాహనంలో తరలించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనుమతులు లేని విద్యాసంస్థలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న 300 మంది విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇంటర్ బోర్డు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా విద్యార్థుల జీవితాలతో ఇంటర్ బోర్డు అధికారులు చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే 300 మంది విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చి , ఎగ్జామ్ రాసేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె వివాహా వేడుకకు హాజరైన మాజీ ఎంపీ నామ



ఖమ్మం/హైదరాబాద్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): ఏ.పీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కుమార్తె మానస వివాహ వేడుక, శనివారం నాడు హైదరాబాద్‌లోని, హైటెక్స్ నందు ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎం.పీ నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన నూతన దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. నామ వెంట హైకోర్ట్ సీనియర్ న్యాయవాదులు బత్తుల గీత, గారపాటి సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభం, ఉచిత వైద్య శిబిరం కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్





దంతాలపల్లి, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): మండలంలోని రామానుజాపురం గ్రామ సర్పంచ్ అక్కిరెడ్డి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచితవైద్యశిబిరం, మినరల్ వాటర్ ప్లాంట్ కు శంకుస్థాపన, నూతన అంగన్వాడి భవనము శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్. ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలోని కొన్ని వేల కోట్ల రూపాయలు అభివృద్ధి చేశానని ఆయన ప్రజలకు సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు సాధ్యమవుతుందని ఆయన అన్నారు ఈకార్యక్రమాల్లో తొర్రూరు ఏఎంసి చైర్మన్, దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్, తోపాటుతదితరులు..

# ఆర్కే లేఅవుట్ "సాయిబాబా దేవాలయం" లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేనంద్ ప్రత్యేక పూజలు



కుత్బుల్లాపూర్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): గాజుల రామారం 125 డివిజన్ ఆర్కే లేఔట్ సాయిబాబా దేవాలయంలో దేవాలయ 3వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై సద్గురు సాయినాధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సద్గురు సాయినాధుడి దివ్యాశీష్షులు భక్తులందరిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాల భాస్కర్, శివప్రసాద్, మల్లేశ్వరరావు, అశోక్ కుమార్, నాగేశ్వరరావు, అరుణ్, ప్రమోద్, జగన్మోహన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆంజనేయులు, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, జశ్వంత్, స్వామి, వైఎస్ఆర్, నవీన్, ప్రసాద్, మహిళా నాయకురాలు అర్పితా ప్రకాష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ కాశీగా ప్రసిద్ధిచెందిన శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి వారి రథాంగ పూజ ఆధ్యాత్మికంగా విశిష్టమైనది



మడికొండ, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): హనుమకొండజిల్లా కాజీపేట మండలం మడికొండ గ్రామంలోని శ్రీ మెట్టురామలింగేశ్వర స్వామి రథాంగ పూజ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. రథాంగ పూజ శివునిరథరూపం "రథం అంటే' దేవుడి యాత్రకు సంకేతం.శివుడు భక్తులమధ్య విహరిస్తున్నాడనే భావనతో రథాంగ పూజ నిర్వహిస్తారు.రథాంగ పూజలో పాల్గొనడం వల్ల పాప విమోచనంతో పాటు పాపాలుతొలగి పుణ్యం కలుగుతుందని భక్తుల అపార నమ్మకం,విశ్వాసం,ప్రజలు గ్రామ శ్రేయస్సుకోసం పూజతో గ్రామంలో శాంతి,సౌఖ్యం,ఐక్యత,పెంపొందించడానికి సంకేతంగాభావిస్తారు.భక్తులు తమకోరికలను స్వామివారికి సమర్పిస్తూ,రథాన్ని పూజించడం ద్వారా తమభక్తిని వ్యక్తపరుస్తారు. శివరాత్రి పర్వ దినములలో శివారాధనచేస్తే అనేకరెట్లు ఫలితం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.ఇలాంటి ఉత్సవాలు గ్రామీణ ప్రాంతాలలో సంప్రదాయాలను,భక్తిభావాన్ని మరింత బలపరుస్తాయి.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహక అధికారి సత్యనారాయణ,ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పైడిపాల రఘు చందర్,ఆలయ అర్చకులు అభిలాష్ శర్మ,విష్ణువర్ధనాచార్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు బైరి రాజు,రోడ్డ దయాకర్,దండిగం శ్రీనివాస్,వస్కుల ఉమా,మాడిశెట్టి.జ్ఞానేశ్వరి,భోగి కేదారి,ఆలయ సిబ్బంది,,మడికొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కిషన్,సబ్ ఇన్స్పెక్టర్,రాజకుమార్ రామ్ మోహన్ రాజబాబు మడికొండ పోలీస్ సిబ్బందిచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.

# హైదరాబాద్‌లో మరో భారీ అగ్నిప్రమాదం



న్యూస్ డెస్క్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): హైదరాబాద్ కేపీఎచ్బీ బస్టాప్ సమీపంలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. పద్మావతి ప్లాజాలోని సాయి మొబైల్ షాపులో మంటలు చెలరేగాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి మంటలను అదుపుచేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని అధికారులు భావిస్తున్నారు. ప్రమాదం కారణంగా మొబైల్ షాపులోని విలువైన ఫోన్లు, సామాగ్రి దగ్ధం దగ్దం అయినట్టు తెలుస్తోంది. ఇక ఇటీవల నగరంలో అగ్నిప్రమాద ఘటనలు పెరిగిపోతున్న సంగతి తెలిసిందే.

ఇక శుక్రవారం సైతం అమీర్ పేటలోని మైత్రీవనంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. కోచింగ్ సెంటర్ లో మంటలు చెలరేగగా అందులో విద్యార్థులు సైతం ఉండిపోయారు. ఫైర్ సిబ్బంది సహాయంతో విద్యార్థులు ప్రమాదం నుండి బయటపడ్డారు. మరోవైపు ఇటీవల ఫర్నిచర్ షాపులో అగ్నిప్రమాదం జరగడంతో ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లింది. ఇక ఎండాకాలం రావడంతో ప్రమాదాలు పెరిగిపోయే అవకాశం ఉన్నందున ఫైర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశించారు.

# పేదల ఇండ్ల పట్టాలతో ధనికుల అక్రమ నిర్మాణాలు

కుత్బుల్లాపూర్, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): బాచుపల్లి మండలం పరిధిలోని వివిధ ప్రభుత్వ సర్వే నెంబర్లలో పేదల పేరు చెప్పి ఇంకొంతమంది పేదలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారు జిహెచ్ఎంసి నిజాంపేట సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చాము భవనాలు సీజ్ చేశామని చెప్తున్నా అనేక కాలనీలలో అక్రమ కట్టడాలు యధావిధిగా పనులు సాగిస్తూ దర్జాగా బిల్డింగ్ నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు అప్పుడప్పుడు తూతూ మంత్రంగా బిల్డింగులు సీజ్ చేసామని చెప్తున్నప్పటికీ సదర్ బిల్డర్స్ మాత్రం రాజకీయ నాయకుల సహాయ సహకారాలతో దర్జాగా బిల్డింగ్ పూర్తి చేసి వినియోగదారులకు అమ్ముతున్నారు బాచుపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలోని సర్వేనెంబర్ సర్వే నెంబర్ 82, 83, 334, 343, 344, 346, 191, 348, 186, 233/26, 290, 293, 319 ప్రభుత్వ భూముల ఆక్రమణ, ఆక్రమించిన ప్రభుత్వ భూములలో చిన్న చిన్న ప్లాట్లుగా చేసుకుని అమ్ముకోవడం కాకుండా ఈ ప్లాట్లని జీవో నెంబర్ 59 ద్వారా రెగ్యులరైజ్ చేసుకున్నామని మేము ఎప్పటినుండో ఈ స్థలంలో ఉంటున్నామని ప్రభుత్వ భూములకి కోర్టు నుండి ఉత్తర్వులు పొందడం బాచుపల్లి మండల పరిధిలో సర్వసాధారణమైపోయింది ఇందులో తన మన అనే భేదం లేకుండా వివిధ రాజకీయ పార్టీ నాయకులు అధికారులు, సమాజంలో వివిధ వృత్తుల్లో పని చేసే వారందరూ కూడా కబ్జాల లో పాలు పాలుపంచుకోవడం తిరిగి ఆ ఫ్లాట్ ని లక్షల్లో అమాయక ప్రజలకు అమ్ముకోవడం జరుగుతుంది ఇక్కడున్న అధికారులకు కూడా ప్రభుత్వ భూములు ఏమైపోయినా ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు వెలిసిన మాకేంటి మాకు వచ్చేది మాకు వస్తే సరిపోతుంది కదా అని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు

గతంలో ప్రభుత్వ అధికారులు ప్రకటించిన పార్క్ స్థలమైన మార్కెట్ యార్డ్ స్థలంలో కబ్జా చేస్తున్న ప్రభుత్వ చెరువులు, నాళాల ఆక్రమణ, పార్కుల ముందు స్థలాల ఆక్రమణ గురించి అక్రమ అనుమతులు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా బుట్టదాకలవుతుంది తప్ప చర్యలు మాత్రం తీసుకోవడం లేదు చర్యలు తీసుకోకపోవడం వెనక కొంతమంది ప్రజాప్రతినిధులు ప్రత్యక్ష పరీక్ష సహకారం ఉంటుందని బాచుపల్లి రెవిన్యూ డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూములలోని అన్ని సర్వే నెంబర్లకు సంబంధించి పేదల కోసం ప్రభుత్వం కల్పించిన 58, 59 జిఓ కింద ఎవరైతే రెగ్యులరైజ్ చేసుకున్నారో అర్హులైన పేదవారికి సంబంధించిన వాటిని ఉంచి మిగతా కట్టడాలను వెంటనే కూల్చివేయాలని తప్పుడు ధృవపత్రాలతో పొజిషన్లో ఉన్న వారిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని లేదంటే రాబోయే రోజుల్లో జీవో కాపీలను ముందు పెట్టుకొని ప్రతి సర్వే నెంబర్లు డోర్ టు డోర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పర్యవేక్షణ నిర్వహిస్తామని పేదలకు అండగా ఉంటుందని పేదల పేరు చెప్పి ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న వారి పైన కేసులను పెట్టినప్పుడే ప్రభుత్వ భూములు ప్రజా అవసరానికి వినియోగించబడతాయని సర్వే నెంబర్ 82 లో గత ఎమ్మార్వో సరిత ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారని కానీ ఇప్పుడు ఆ బోర్డు ఎటు పోయిందో ఎవరికి తెలియదని ఇలా ప్రతి సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములను గతంలో చెప్పిన అధికారులు ఇప్పుడు ప్రైవేటు భూములుగా ఎలా మారుతున్నాయో ప్రజలకు తెలియజేయాలని భారతీయ జనతా పార్టీ నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్, డిమాండ్ చేశారు

## 10వ తరగతి వార్షిక పరీక్షలను సక్రమంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): 10వ తరగతి వార్షిక పరీక్షలను సక్రమంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి, చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులు సమగ్ర,అవగాహన ఒరియంటేషన్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్. పాల్గొనిన అధికారులకు మార్గనిర్దేశం చేశారు.కలెక్టరేట్ సమీక్ష సమావేశ మందిరంలో, చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్మెంటల్ అధికారులతో, కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు, కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, రవాణా, సీలింగ్ –అన్‌సీలింగ్ విధానం, పరీక్షా కేంద్రాల్లో పర్యవేక్షణ, ఫ్లయింగ్ స్క్వాడ్ల సమన్వయం వంటి అంశాల్లో కట్టుదిట్టమైన చర్యలు, తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.పరీక్షలు ఎటువంటి అవకతవకలకు తావులేకుండా, పారదర్శకంగా నిర్వహించాల న్నారు.జిల్లాలో మొత్తం 12403 మంది విద్యార్థులు, 69 పరీక్షా కేంద్రాలలో,పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, శుచిమందిరాలు, ఫర్నిచర్, ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస మౌలిక సదుపాయాలు, కల్పించబడుతున్నాయని తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం స్క్రైబ్ సౌకర్యం, అవసరమైన చోట వీల్‌చైర్లు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. పరీక్షలను నిబంధనల ప్రకారం, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందు కు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు, కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్ష విభాగం సీనయ్య,చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ద్రోహ శక్తులకు కాంగ్రెస్ అడ్డా-రాహుల్ గాంధీ తీరు దేశానికే శాపం

### అంతర్జాతీయ వేదికలపై భారత పరువు తీస్తున్న విపక్షం

### ఖమ్మం అతిథి గృహం వద్ద కదం తొక్కిన కమలదళం



ఖమ్మం, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): దేశ ప్రతిష్టను మంటగలుపుతూ, దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న, కాంగ్రెస్ తీరుపై ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ పురోగతికి ఆటంకం కలిగిస్తూ, అంతర్జాతీయ వేదికలపై భారతదేశ పరువు తీయడమే ఏకైక లక్ష్యంగా రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని, ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం ఖమ్మం నగరంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహం సమీపంలో చేపట్టిన, రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో ఆయన పాల్గొని, కాంగ్రెస్ నాయకుల వికృత చేష్టలపై నిప్పులు చెరిగారు. దేశాభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి ప్రవర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. దశాబ్దాల పాటు దేశాన్ని కొల్లగొట్టిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడు అధికారం లేకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి వ్యవహరిస్తున్నారని, నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ ఒక బలమైన శక్తిగా ఎదుగుతున్న తరుణంలో ఆ అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ దేశద్రోహ శక్తులతో చేతులు కలిపిందని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్న విదేశీ ప్రతినిధుల ముందు, దిగజారుడు ప్రదర్శనలు చేయడం కాంగ్రెస్ నాయకుల సంస్కృతికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. ఇలాంటి దివాలాకోరు చర్యలతో దేశ సార్వభౌమాధికారాన్ని కించపరిస్తే భవిష్యత్తులో దేశ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తీవ్రంగా హెచ్చరించారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ఉనికినే ప్రశ్నార్థకం చేసే స్థాయికి రాహుల్ గాంధీ దిగజారడం అత్యంత శోచనీయమని ఆయన పేర్కొన్నారు. దేశ అంతర్గత విషయాలను ప్రపంచ వేదికలపై రచ్చ చేస్తూ కాంగ్రెస్ నాయకులు దేశ ద్రోహులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీయుల ముందు భారతీయులు తలదించుకునేలా ప్రవర్తించినందుకు, రాహుల్ గాంధీ తక్షణమే యావత్ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని, ఆయన డిమాండ్ చేశారు. దొడ్డి దారిన రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తే చూస్తూ, ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. స్థానిక అతిథి గృహం వద్ద జరిగిన ఈ భారీ ఆందోళనలో ఖమ్మం నగరానికి చెందిన వందలాది మంది కాషాయ శ్రేణులు పాల్గొని, కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కుట్రలను బట్టబయలు చేస్తూ, ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని, నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లిక అంజయ్య, బి.జె.పి జిల్లా ఉపాధ్యక్షులు నకరికంటి వీరభద్రం, ఆర్.వి.ఎస్ యాదవ్, అనిత, కొనతం లక్ష్మీనారాయణ, జ్వాలా నరసింహారావు శాసనాలు సాయిరాం, రుద్ర గాని మాధవ్ సుబ్బారావు ,నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## వాసవి వనితా క్లబ్ ల సేవలు అభినందనీయమైనవి

## మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది



సూర్యాపేట, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): వాసవి వనితా క్లబ్ సామాజిక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో ముందు వరుసలో ఉంటాయని, వారి సేవలు అభినందనీయమైనవని, సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శనివారం విద్యానగర్ లోని,శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు లక్కవరపు పద్మజ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు, ఆధ్యాత్మిక భావజాలాన్ని పెంపొందించడానికి మహిళా సంఘాలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ చైర్మన్ లక్కవరపు పద్మజ, కార్యదర్శి కక్కిరేణి అనిత, కోశాధికారి బెలిదె లక్ష్మి, ఆర్సి జూలకంటి నాగరాజు, ఆర్ఎస్ కలకోట అనిత, ఐపీసీలు రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, బజ్జూరి శ్రీనివాస్, తెరటపల్లి సతీష్, శ్రీరంగం రాము తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో తాండూరు నేతలు స్వాగతం పలికిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### పుష్పగుచ్ఛం అందించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు




తాండూరు, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తాండూరు నేతలు సందడి చేశారు. శనివారం వికారాబాద్ జిల్లాలోని హరిత రిసార్ట్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం కింద ఏర్పాటు చేసిన శిక్షణ శిబిర కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, కౌన్సిలర్లు, నేతలు తరలివెళ్లారు. కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కౌన్సిలర్లు ఎమ్మెల్యే బీఎంఆర్ సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎంకు పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, డ్రైనేజ్ మరియు రోడ్ల సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల వంటి అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో తాండూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రిగా పూర్తిస్థాయి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా నూతన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు అందరు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పరిపాలనతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు , చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, పరిగి ఎమ్మెల్యే టి. రాంమెహన్ రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, నాయకులు ఉప్పరి మల్లేశం పలువురు నేతలు ఉన్నారు.

## బీసీల రాజ్యాధికారమే మా లక్ష్యం

### మహబూబాబాద్ నుంచి టిఆర్పి జెండా ప్రతి గ్రామంలో ఎగురవేస్తం!

### జిల్లా నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు



దంతాలపల్లి, 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి)రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో మహబూబాబాద్ జిల్లా నుండి కొండా వెంకన్న,ఊడుగుల ఐలయ్య, పులిగుజ్జ రామ్మూర్తి ముదిరాజ్, రాజేష్ యాదవ్, రాజేష్



ముదిరాజ్ పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మల్లన్న స్వయంగా పార్టీ కండువా కప్పి కొత్త సభ్యులను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది.పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఇంతకాలం ఇతర పార్టీలలో సేవలందించినప్పటికీ, బీసీల హక్కుల కోసం నిబద్ధతతో పోరాడుతున్న మన బీసీ పార్టీ అయిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరుతున్నామని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో గ్రామ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై పోరాటం మరింత వేగవంతం చేస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు టి ఆర్ పి పార్టీ బలోపేతానికి మహబూబాబాద్ జిల్లా నుండి బలమైన అడుగు పడిందని నాయకులు తెలిపారు.


## వంజరులకు జరిగిన చారిత్రక అన్యాయానికి నిరసనగా.. ఫిబ్రవరి 23న రాష్ట్రవ్యాప్త 'బ్లాక్ డే'

### - సామాజిక కార్యకర్త వెంకట్ రమణ వంజరి పిలుపు



హైదరాబాద్ , 21 ఫిబ్రవరి (బిఎన్ఎస్): వంజరి సమాజానికి జరిగిన సామాజిక అన్యాయాన్ని నిరసిస్తూ ఈ నెల 23వ తేదీని రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ డే'గా పాటించాలని సామాజిక కార్యకర్త వెంకట్ రమణ వంజరి పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, వంజరులు ఆది నుండి అడవుల్లో నివసించే సంచార గిరిజన తెగ అని, వీరి సామాజిక చరిత్ర మరియు వెనుకబాటుతనాన్ని గుర్తించిన అప్పటి ప్రభుత్వం 30 జూన్ 1977న జీఓ నం. 245 ద్వారా ఎస్టీ జాబితాలో చేర్చిందని గుర్తు చేశారు.అయితే, ఎటువంటి శాస్త్రీయ అధ్యయనాలు లేకుండానే 23 ఫిబ్రవరి 1979న జీఓ నం. 44 ద్వారా ఆ రిజర్వేషన్లను తొలగించి, వంజరులను బీసీ–డీ జాబితాలోకి మార్చడం వల్ల వంజరి సమాజం మొత్తం విద్యా, ఉద్యోగ అవకాశాలను కోల్పోయిందని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చారిత్రక తప్పిదం వల్ల ఒక తరానికి చెందిన వంజరి బిడ్డల భవిష్యత్తు అంధకారమైందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, అన్యాయంగా తొలగించబడిన ఎస్టీ రిజర్వేషన్లను తక్షణమే పునరుద్ధరించాలని, చట్టసభల్లో వంజరి సమాజానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని వెంకట్ రమణ డిమాండ్ చేశారు. అలాగే వంజరి బిడ్డల విద్యా, ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని ఆయన కోరారు. రాబోయే ఫిబ్రవరి 23న తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి వంజరి కులస్తుడు నల్ల బ్యాడ్జీలు ధరించి శాంతియుత నిరసన తెలపాలని, ప్రతి మండల మరియు జిల్లా కేంద్రాల్లో తహసీల్దార్లకు, కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మన హక్కుల సాధన కోసం రాజకీయాలకు అతీతంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వంజరి సంఘాలన్నీ ఏకం కావాలని ఈ సందర్భంగా వెంకట్ రమణ వంజరి పిలుపునిచ్చారు.

# సినిమా న్యూస్




## విశ్వంభర చుట్టూ ఎన్ని కష్టాలో.. అసలు సమస్య అదేనా?

మెగాస్టార్ చిరంజీవి చాలా రోజుల క్రితం విశ్వంభర చిత్రాన్ని మొదలు పెట్టాడు. త్రిష ఇందులో హీరోయిన్గా కనిపించనుండగా, మల్లాడి వశిష్ట దర్శకత్వం వహిస్తున్నాడు. ఎం ఎం కీరవాణి సంగీత సారథ్యంలో రూపొందుతున్న ఈ మూవీని యువి క్రియేషన్స్ బ్యానర్ పై వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టార్ట్ చేసిన తర్వాత కొంతకాలానికే దీనిని 2025 సంక్రాంతికి విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఆ తర్వాత ఈ సినిమాకు సంబంధించిన పనులు చాలా పెండింగ్లో ఉన్నాయి అని, దాంతో సంక్రాంతికి కాకుండా వేరే సమయంలో విడుదల చేస్తాము అని, కొత్త రిలీజ్ డేట్ ను త్వరలోనే ప్రకటిస్తామని మేకర్స్ చెప్పుకొచ్చారు.

ఆ తర్వాత కొంతకాలానికి చిరంజీవి స్వయంగా విశ్వంభరని 2026 సమ్మర్లో రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించాడు. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే ఈ సినిమా ఈ సమ్మర్ లో కూడా విడుదల అయ్యే అవకాశాలు కనబడటం లేదు. ఇప్పటివరకు ఈ చిత్రానికి సంబంధించిన విడుదల తేదీని మేకర్స్ ప్రకటించలేదు. ఈ మూవీ స్టార్ట్ అయిన తర్వాత చాలా కాలానికి మొదలైన మన శంకర వరప్రసాద్ గారు విడుదల అయ్యి ఇప్పటికే టాలీవుడ్ రీజనల్ ఇండస్ట్రీ హిట్ కావడంతో విశ్వంభర పరిస్థితి ఏమవుతుందా అని మెగా ఫ్యాన్స్ కాస్త టెన్షన్ పడుతున్నారు.

ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం విశ్వంభర మూవీకి సంబంధించిన విడుదల తేదీ అనౌన్స్ కావాలంటే ముందుగా ఓటీటీ డీల్ పూర్తి కావాలి, అది పూర్తి కావాలంటే రేటు ఫైనల్ కావాలి. ధర ఫైనల్ కావాలంటే మొదట కాపీ పూర్తి కావాలని తెలుస్తుంది. దీనిని బట్టి చూస్తే ఈ సినిమా విడుదల తేదీ రావాలంటే మొదట ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ కాపీ రెడీ కావాలి. అది చూసి ఓటీటీ వారు ఒక ధర ఫిక్స్ చేసి, డేట్ కూడా కన్ఫామ్ చేస్తే అప్పుడు ఈ సినిమా విడుదల తేదీ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## 46 ఏళ్ల తర్వాత

### కమల్ - రజనీ రీయూనియన్

భారతీయ సినీ ప్రపంచంలో గర్వించదగ్గ దిగ్గజాలు కమల్ హాసన్, రజనీకాంత్ మరోసారి కలిసి తెరపై కనిపించనున్నారు. దాదాపు 46 ఏళ్ల తర్వాత ఈ లెజెండరీ స్టార్స్ స్క్రీన్ షేర్ చేసుకోబోతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది. తాజాగా ఈ క్రేజీ మల్టీస్టారర్ను అధికారికంగా ప్రకటిస్తూ మేకర్స్ స్పెషల్ గ్లింప్స్ విడుదల చేశారు. ప్రస్తుతం 'KHxRK' అనే వర్కింగ్ టైటిల్తో తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'జైలర్' ఫేమ్ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. సంగీత బాధ్యతలను యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ తీసుకున్నారు. భారీ బడ్జెట్తో ఈ ప్రాజెక్ట్ను రెడ్ జెయింట్ మూవీస్ నిర్మిస్తోంది.

తాజాగా విడుదలైన గ్లింప్స్లో కమల్–రజనీ ఇద్దరూ స్టైలిష్ లుక్స్లో కనిపిస్తూ 'నువ్వా నేనా?' అన్నట్టుగా పోటాపోటీగా మెరిశారు. ముందుగా ఎవరి రూమ్లోకి వెళ్లాలన్న విషయంలో నెల్సన్ కన్ఫ్యూజ్ అవ్వడం, అనిరుధ్ టూ–ఫింగర్ టెక్నిక్తో ఏ రాగం కంపోజ్ చేయాలనేది సెలెక్ట్ చేసుకోవడం వంటి సన్నివేశాలు ఫ్యాన్స్కు వినోదాన్ని పంచుతున్నాయి. కాస్ట్యూమ్స్, బూట్లు, బెల్ట్, వాచ్, కళ్లద్దాలు ఇలా ప్రతి అంశంలో ఇద్దరి డామినేషన్ స్పష్టంగా కనిపించేలా వీడియోను రూపొందించారు. ఇద్దరూ స్టైల్గా నడుచుకుంటూ వచ్చి ఒకరికొకరు ఎదురెదురుగా నిలబడే షాట్ హైలైట్గా నిలిచింది. రజనీ తనదైన శైలిలో కారు కీ ఇవ్వడం, దాన్ని కమల్ అందుకుని డ్రైవింగ్ సీట్లో కూర్చోవడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. చివర్లో 'ఎవరు హీరో?' అని ఇద్దరూ అడిగే సన్నివేశం ఆసక్తిని మరింత పెంచుతోంది.

ఇద్దరు దిగ్గజాలు గతంలో పలు చిత్రాల్లో కలిసి నటించినప్పటికీ, ఈసారి రాబోతున్న ఈ ప్రాజెక్ట్పై భారీ అంచనాలు నెలకొన్నాయి. సినిమాటోగ్రఫీని రాజీవ్ మీనన్, ఎడిటింగ్ను ఆర్. నిర్మల్, ఆర్ట్ డైరెక్షన్ను డీఆర్కే కిరణ్ నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మల్టీస్టారర్కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించనున్నట్లు చిత్రబృందం తెలిపింది. మొత్తంగా చెప్పాలంటే, KHxRK అనౌన్స్మెంట్ వీడియోతోనే బాక్సాఫీస్ వద్ద సంచలనాలకు నాంది పలికింది. కమల్–రజనీ రీయూనియన్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## లక్కీ ఛాన్స్ కొట్టేసిన మీనాక్షి చౌదరి

టాలీవుడ్ లక్కీ భామ మీనాక్షి చౌదరి దశ తిరిగింది. 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం', 'లక్కీ భాస్కర్' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకున్న ఈ హర్యానా బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్లో గ్రాండ్ ఎంట్రీకి సిద్ధమైంది. హిందీ స్టార్ హీరో అక్షయ్ కుమార్ సరసన అత్యంత ప్రతిష్టాత్మకమైన 'భాగమ్ భాగ్ 2' చిత్రంలో హీరోయిన్గా నటించే గోల్డెన్ ఛాన్స్ దక్కించుకుంది. 2006లో అక్షయ్ కుమార్, గోవిందా, పరేష్ రావల్ కాంబినేషన్లో వచ్చిన 'భాగమ్ భాగ్' ఎంత పెద్ద హిట్ అయ్యిందో తెలిసిందే. ఇప్పుడు దాదాపు రెండు దశాబ్దాల తర్వాత వస్తున్న ఈ సీక్వెల్ను రాజ్ శాండిల్య తెరకెక్కిస్తున్నారు.ఒరిజినల్ మూవీ తరహాలోనే పక్కా కామెడీ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కీలక పాత్రలో కనిపించబోతోంది.

ఈ సినిమాలో మీనాక్షితో పాటు విలక్షణ నటుడు మనోజ్ బాజ్పాయ్ ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుండటం విశేషం. అంతేకాకుండా, బిగ్ బాస్ ఫేమ్ ఆయేషా ఖాన్ కూడా ఈ ప్రాజెక్ట్లో భాగం కానుంది. సీనియర్ నటుడు పరేష్ రావల్ ఈసారి డబుల్ రోల్లో కనిపించబోతున్నారని సమాచారం. వరుస సినిమాలతో బిజీగా ఉన్న మీనాక్షికి, అక్షయ్ కుమార్ వంటి టాప్ స్టార్ పక్కన అవకాశం రావడం ఆమె కెరీర్లో పెద్ద మైలురాయిగా మారనుంది. 2021లో టాలీవుడ్లోకి అడుగుపెట్టిన మీనాక్షి, అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోల సరసన నటించే స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం ఆమె 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి సినిమాలతో ఫుల్ ఫామ్లో ఉంది. ఇప్పుడు హిందీలో కూడా పాగా వేయాలని చూస్తోంది. 'భాగమ్ భాగ్ 2' షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ సినిమా సక్సెస్ అయితే బాలీవుడ్లో మీనాక్షికి మరిన్ని అవకాశాలు రావడం ఖాయం.

